## సిలికానాంధ్ర విశేషాలు




**కవి సమ్మేళనం- ప్రబంధ ఋతువిలాసం:** గత నాలుగేళ్ళుగా ప్రతి తెలుగు సంవత్సరాదికీ , క్రమం తప్పకుండా, ఉగాది ఉత్సవాన్ని నిర్వహిస్తూ సిలికాన్ వేలీలో అచ్చ తెనుగు వాతావరణాన్ని సృష్టిస్తున్న సిలికానాంధ్ర సంస్థ శ్రీ వ్యయనామ ఉగాది ఉత్సవాన్ని రాబోయే శనివారం ఏప్రిల్ 1 వ తేదీన కాలిఫోర్నియా రాష్ట్రంలోని లివర్ మోర్ హిందూ దేవాలయంలో వైభవంగా నిర్వహించబోతోంది. ఈ సారి ప్రత్యేక ఆకర్షణగా కవి సమ్మేళనంతో బాటు ప్రబంధ ఋతు విలాసాన్ని పద్య గాన రూపంలో అందించబోతున్నారు. ఆ రోజు సాయంకాలం 5.00 గంటలకి 50 మంది చిన్నారులు ఆలపించే ‘తేనెల తేటల మాటలతో ‘ అనే ప్రారంభ గీతంతో మొదలవుతున్న ఈ కార్యక్రమంలో మారేపల్లి వెంకటశాస్త్రి గారు పంచాంగ పఠనం చేసి రాబోయే సంవత్సరంలోని మంచి చెడుల్ని వివరిస్తారు. డాక్టర్ ఉపద్రష్ట సత్యం గారి అధ్యక్షతన జరిగే కవి సమ్మేళనంలో డాక్టర్ ఉపాధ్యాయుల కృష్ణమూర్తి, డాక్టర్ దారా సురేంద్ర, గండికోట విశ్వనాథం, తల్లాప్రగడ రామచంద్రరావు, మృత్యుంజయుడు, శ్రీమతి నిమిత పాల్గొంటారు. ప్రబంధ ఋతువిలాస అంశంలో వసుచరిత్ర,ఆముక్తమాల్యద, కుమార సంభవం, ..లాంటి ఆరు ప్రబంధాలనుంచీ ఆరు ఋతువుల్ని వర్ణించే పద్యాలని సిలికానాంధ్ర కళాకారులు ఆలపిస్తారు. ప్రతి పద్యానికీ ‘కాలపురుషుడి‘ వ్యాఖ్యానం కూడా వుంటుంది. వీటికి తోడుగా సిలికానాంధ్ర గాయనీ గాయకులే ఆలపించే s లలిత సంగీతం ఉంటుంది. కవితా, పద్య, గీత త్రివేణీ సంగమంగా, రాగ భరితంగా జరగబోయే ఈ ఉగాది ఉత్సవానికి సిలికాన్ వేలీ లోని తెలుగువారే కాక చుట్టుపక్కల నగరాలనుంచీ కూడా అనేక మంది తెలుగు వారు హాజరవుతారని ఒక అంచనా. కార్యక్రమం తరువాత సిలికానాంధ్ర కార్యకర్తలు స్వయంగా వండి, వడ్డించే అచ్చతెలుగు విందు భోజనం కూడా ఉంటుంది.

**తెలుగు భాషా వికాసం:** ప్రవాసాంధ్రుల చిన్నారుల్లో తెలుగు భాషపట్ల సక్తిని పెంపొందించేందుకు ‘తెలుగు భాషా వికాసం‘ పేరుతో ఉగాది వేడుకల్లో భాగంగా అదే రోజు మధ్యాహ్నం 12.00 గంటలనుంచీ సాయం కాలం 4.30 వరకూ చిన్నారులకు వివిధ అంశాల్లో పోటీలు నిర్వహిస్తున్నారు. 3 సంవత్సరాలనుంచీ 6 సంవత్సరాల వయసు గల చిన్నారులకు ‘తెలుగు చిట్టి పొట్టి పాటల‘ పోటీలు, 6 నుంచీ 12 సంవత్సరాల వయసుగల బాల బాలికలకు ‘సామెతల్లో నీతి కథలు ‘ అనే అంశంలో నూ, 17 సంవత్సరాల వయసు గల పిల్లలకు ‘తెలుగు భాష ఎందుకు నేర్చుకోవాలి‘ అనే అంశం పైనా వక్తృత్వ పోటీలు నిర్వహించబోతున్నాం. ఈ పోటీల్లో 150 మందికి పైగా బాల బాలికలు పాల్గొన బోతున్నారు. పోటీల్లో విజేతలకు తరువాత జరిగే ఉగాదిఉత్సవంలో ఆకర్షణీయమైన బహుమతుల్ని అందిస్తారు.

ఈకార్యక్రమానికి ప్రవేశం ఉచితం.. తెలుగు వారందరూ కలిసి చేసుకునే ఈ పండుగకి అందరినీ తరలి రావలసిందిగా సిలికానాంధ్ర విజ్ఞప్తి చేస్తోంది

కార్యక్రమం ముగిశాక, సచిత్రకథనాల్నీ, వీడియోల్నీ ఈ వెబ్సైట్ లో ఏప్రిల్ 5 వ తేదీ లోగా ఉంచుతాం.

**********

## ఆంధ్ర కుటుంబ శిబిరం

గతరెండేళ్ళుగా మే నెల మొదటి వారంలో ఆంధ్ర కుటుంబ శిబిరాన్ని నిర్వహిస్తున్న సిలికానాంధ్ర ఈ సంవత్సరం ఏప్రిల్ 28 - 30 తేదీల్లో ఈ వినూత్న భారీ కార్యక్రమాన్ని నిర్వహించబోతోంది. 400 మంది తెలుగు వారు అందరూకలిసి ఒక చోట రెండు రోజులపాటు గడపబోయే ఈ ప్రత్యేక శిబిరానికి అమెరికాలోని పలు ప్రాంతాలనుంచీ తెలుగు వారు హాజరు కాబోతున్నారు. క్రిందటి రెండేళ్ళు ఈ శిబిరంలో ఒకసారి అల్లూరి సీతారామ రాజు నాటికనీ మరోసారి కార్గిల్ యుద్ధాన్నీ అర్ధరాత్రి కొండలమీద లైవ్‌గా ప్రదర్శించి శిబిరవాసుల్ని ఆశ్చర్యచకితుల్ని చేసిన సిలికానాంధ్ర ఈ సారి మరిన్ని వినూత్న కార్యక్రమాల్ని ఈ శిబిరంలో ప్రదర్శించబోతోంది.

కొండిపర్తి దిలీప్ ఆధ్వర్యంలో, నాదెళ్ళ వంశీకృష్ణ సమన్వయంలో ఈ శిబిరం జరగబోతోంది.

క్రిందటి రెండేళ్ళూ ఈ శిబిరానికి వచ్చిన అనూహ్య స్పందనని దృష్టిలో ఉంచుకుని, శిబిరంలో పాల్గొనడానికి సక్తి గల వారిని వెంటనే తమ పేర్లు నమోదు చేయించుకో వలసిందిగా సిలికానాంధ్ర విజ్ఞప్తి చేస్తోంది. రిజిస్ట్రేషన్స్ వివరాలకోసం వెంటనే సంప్రదించండి.

కడియాలమాధవి(408-839-0306)

వేదుల స్నేహ (408-930-1862)

క్రిందటి రెండేళ్ళ శిబిర విశేషాల్నీ ఇక్కడ సవివరంగా చూడండి..




